# సౌంత్ర

**కథ**

చిత్తూరి కోటేశ్వరరావు, ఐ.పి.యస్

**ఇప్పటికి మన పెళ్ళై పది సంవత్సరాలు కావస్తున్నది.**

మన మధ్య వాగ్యుద్ధాలు, అపోహలు, అనుమానాలు, అల్లరి, నిందారోపణలు, పదిమందిలో వర్చలు, ప్రతి ఒక్కరూ మన గురించే చెప్పుకోవడం.. ఇవన్నీ ఎందుకు చెప్పు?

చేస్తున్న తప్పిదాలను గుప్తంగా వుంచడం, ఏనాడు కూడా మనం ఏ ఒక్క విషయంపై ఈ పదేళ్ళ కాలంలో ఏకీభవించలేకపోయాం. నువ్వు నన్నొక కీచకుడిగా, రావణుడిగానో చిత్రీకరించడం, పదిమందిలో నన్ను చులకన చేయడం నీ ధ్యేయంగా మారిపోయింది.

మాతృమూర్తిని అయ్యానన్న లక్షణం ఏదీ నీలో నాకింతవరకూ కనబడలేదు. కన్నతల్లివి అయ్యుండీ ఆ బిడ్డకు ఎలా దూరంగా వుంటున్నావో నీకే తెలియాలి.

పట్టుదలతో కార్యాన్ని సాధించాలి. అది ధీర లక్షణం... కానీ పంతాలతో, పట్టింపులతో జీవితాన్ని నాశనం చేసుకోవడం పిరికితనం అనిపించుకుంటుంది.

పిరికివాళ్ళు ఎన్నోసార్లు చస్తారు. నీవు కూడా రోజు రోజూ ఎన్నోసార్లు మరణబాధల అనుభవించి వుంటావు. కానీ నీలోని పిరికితనాన్ని, అసమర్ధతను, పంతాలతో, పట్టింపులతో ముడిపెట్టి జీవితంలోని ఒక్కొక్క మెట్టు అధిరోహించవలసింది పోయి మరింతగా దిగజారిపోయావు.

నీకు ఒంటరితనమే ప్రథమ సోపానం అయింది.

పదిమందిలో కలిసి వుండలేవు. అలా కలిసి వున్న వారిని అసహ్యించుకుంటావు. ఎన్ని బంగారు పతకాలు పొందితే ఏమిటి? విద్యలో ఎంతటి ఉన్నతశిఖరాలు అధిరోహించినా ప్రయోజనం ఏమిటి?

భర్తృహరి చెప్పినట్లు... నీవు వినవు... కనవు.. గైకొనవు!

కొంచెం ఓపిక పట్టి ఈ ఉత్తరంలోని విషయాలన్నీ కూలంకషంగా చదివి అర్థం చేసుకుని ఇప్పటికయినా నీ నిర్ణయాన్ని మార్చుకుంటావని భావిస్తున్నాను.

నీకు బంధువులతో సంబంధాలు అక్కరలేదు స్నేహితులతో అంతకన్నా అవసరంలేదు.

ప్రేమ అనే పదానికి అసలు అర్థమే తెలిసి వుండకపోవచ్చు!

తల్లిదండ్రులంటే నీకు వీసమెత్తు కూడా గౌరవంలేదు.

ఇక తాళి కట్టిన నేను... నీ పేగు చీల్చుకుని పుట్టిన బిడ్డ నీకు పరమ విరోధులం!

దైవ పూజ లెందుకోసం? చిత్తశుద్ధి లేని శివ పూజలేల?

విద్య ఒసగును వినయంబు... మరి ఆ వినయంలేని విద్య ఎందుకో నువ్వే ఆలోచన చేయి. నువ్వు చేసే విద్యాభోధన ఎలాంటిదో ఒక్కసారి ఆలోచన చేయి. నీ విద్యా బోధన ఎంత ముక్తసరిగా వుందో... గవర్నమెంట్ సర్వీస్ కాబట్టి సరిపోయింది లేకపోతే నీ ముక్తసరి చదువు సంధ్యలకు శంకర గిరిమాన్యాలు పట్టక తప్పదు.

నువ్వు ఎంతయినా పవిత్రమయిన మంగళ సూత్రం కట్టించుకున్న స్త్రీవే కదూ...

నీలో వున్న అవలక్షణాలను నేను చెయ్యెత్తి చూపడం కాదు కానీ... అలాంటి ఉత్తమోత్తమమయిన స్త్రీమూర్తి భర్తగా పది సంవత్సరాలు కాపురం చేసిన నా అదృష్టాన్ని నేనే అభినందించుకుంటున్నాను. ఈనాటికి నీ కులం తెలిసి కొన్నందుకు నీకు నా హృదయ పూర్వక అభినందనలు.

★★ ★★ ★★ ★★

సరస్వతీ కటాక్షం పొంది విశ్వవిద్యాలయంలో బంగారు పతకం సంపాదించిన నీవు అక్షరదీపం వెలిగించి అజ్ఞానంలో వున్నవారిని జ్ఞానపథంలోకి నడిపించే పవిత్రమయిన వృత్తిలో వుండి విద్యార్థి విద్యార్థినుల కోసమే సర్వసంగ పరిత్యాగం చేస్తున్నావని పదిమందిలో బాహాటంగా చెప్పకున్నా నీవు ఈనాడు చేసిందేమిటి?

నీలోని సంస్కారం ఏమయింది?

నీ హృదయమే ఒక ఆలయం అని... ఆ ఆలయంలో ఒక దీపం వెలుగుతుందని ఆ దీపమే నేనని అన్నావు.

కానీ నీలోని అహంభావాన్ని తెలుసుకోలేకపోయాను.

నీవు మన వివాహమయ్యాక ఒక స్వార్థపరురాలిగా ఆవేశపూరితురాలిగా ప్రవర్తించి నన్ను దూరం చేసుకున్నావు. నీకు ఇది తగదు... జరిగిన విషయమంతా మరచిపోదాం. మళ్ళీ నూతన జీవితాన్ని ప్రారంభిద్దాం.

నన్ను అసమర్ధుడిగా భావించినాసరే నా మనసులో ఇప్పటికీ నీకు అదే స్థానమున్నది.

ఏదయినా బాధ అనేది వుంటే నేను అనుభవించాలి.

ఆ బాధను నేను ఆనందంగా అనుభవించడానికి సిద్ధంగా ఉన్నాను. మన రక్త సంబంధానికి ప్రతిరూపంగా పెరుగుతున్న ఆ చిన్నారి కోసమయినా మనం ఎప్పటిలా కలిసి వుందాం. లోకంలో భార్యాభర్తల తగాదాలు సహజం... తగాదాలు లేని జీవితాలు ఎక్కడా వుండవు. మన మధ్య ఇంత కాలానికి ఈ రోజున ఈ మనస్పర్థలు వచ్చాయి.

ఇవి కేవలం ఒక పగటి కలగా భావిద్దాం!

నీ నిర్ణయాన్ని ఇప్పటికయినా మార్చుకో...

నీలో వున్న స్వార్థాన్ని వదిలివేయి...

తిరిగి మరొక్కసారి ఆలోచన చేయి...


ఇంగిత జ్ఞానాన్ని గుర్తుకు తెచ్చుకో!

సమాజంలో మనమందరూ భాగస్వాములం. ఈ కుటుంబమనే భారాన్ని మనమిద్దరమూ మోస్తూ ముందుకు నడవాలి. పురుషులతోపాటు సమాన హక్కులు కావాలని చిన్నప్పుడు పాఠశాలలో పద్యాలు వల్లించినట్లుగా కాదు...

ఈ పురుషాధిక్య ప్రపంచంలో స్త్రీపాత్ర నామమాత్రమే! ఎంత మంది ఏం చెప్పినా అవన్నీ కాగితాల మీద రాతలుగానే నిలిచిపోతాయి. చివరకు ఆ కాగితాలు చలికాచుకోవడానికి పనికి వస్తాయి లేదా పచారీకొట్లో పప్పో, ఉప్పో మోయడానికి పనికివస్తాయి... అంతేకదూ!

బాల్యంలో తండ్రి... యవ్వనంలో భర్త... వృద్ధాప్యంలో కొడుకు అవసరమని పెద్దలు ఘోషిస్తూ చెబుతున్నారు.

చూస్తూనే వున్నావు కదా. విధవరాలు అయితే గిరీశం వంటి ఎంతోమంది మగవాళ్ళు వస్తారు. భర్త వదిలివేసిన స్త్రీకి బాయ్‌ఫ్రెండ్స్ వుంటారు కానీ గిరీశం రాడు. ఇంకే అవతార పురుషుడూ రాడు. శరీరంతో ఆడుకుని పాడుకుని అనుభవించి తలొక దారి పట్టి చరిత్రను సృష్టిస్తారు మహనీయు




లు మగవాళ్ళు.

ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నీవు ఒంటరిగా వుండడం సాధ్యమేనా?

బహుశా అది నీ ఒక్కదానికె సాధ్యం కావచ్చు. ఎందుకంటే చిన్నతనం నుంచీ ఒంటరితనానికి అలవాటు పడ్డ నీవు భర్త సాంగత్యాన్ని కూడా ఒక పరివయంగా భావించి అవసరం తీరిన తరువాత బోడి మల్లయ్య సామెతను బుజువు చేస్తున్నావు.

అపోహ అని తేలిగ్గా తీసి పారెయ్యకు.

నాది అపోహ కానే కాదు. అందులో నిజం ఎంతో వున్నది. విద్యార్థులు యవ్వన దశ ప్రారంభంలో రకరకాల రసాయన మార్పులకు లోనవుతుంటారు.

అది సహజం!

కిశోర్ అదే దశలో వున్నాడు.

నిన్ను అతను ఒక సోదరిగా భావిస్తున్నాడని నీ అపోహ!

కాదు.. అతనిలాంటి విద్యార్థుల నెందరినో చూశాను. నేను కూడా అలాంటి దశను అనుభవించే వచ్చాను. ఆ వయస్సులో తారతమ్యాలు కనిపించవు. అంధకారంలో కొట్టుమిట్టాడుతుంటారు. వాళ్ళు చూస్తున్న సినిమాలేమిటి? చదువుతున్న సాహిత్యం ఏమిటి? వాళ్ళ కళ్ళముందు కనబడేవి నిరంతరం అలాంటి చిత్రాలే అయినప్పుడు వాళ్ళ ప్రవర్తనలో మార్పు ఎందుకొస్తుంది?

స్త్రీగా నీవెప్పుడూ పదహారేళ్ళ వయసులో స్వేచ్ఛా విహంగంలా తిరిగినపుడు నీకు కనిపించేవి తెల్లని పాలు, నల్లని నీళ్ళు అంతే!

తెల్లని పాలలో నీరెంత వుంది? నల్లని నీళ్ళలో కుళ్ళెంత వుంది? నిశితంగా పరిశీలిస్తేనే కానీ. తెలియదు. అదే మానవ జీవితం.

ఈనాటి స్టూడెంట్స్ స్వేచ్ఛా విహంగాలు.

ఏది తప్పో ఏది ఒప్పో అని గ్రహించే శక్తి వారిలో లేదు. గ్రహించవలసిన అవసరం కూడా వాళ్ళకు లేదు.

కిశోర్ గురించి నీకన్నా నాకు సమగ్రంగా తెలుసు!

నీవేదో దయతలచి తండ్రిలేని వాడు తల్లి సంపాదనపై బ్రతుకుతున్నాడనే ఉద్దేశంతో అతన్ని చేరదీసి అతనిని ఒక ఉత్తమ విద్యార్థిగా, ఆదర్శ ప్రాయునిగా తీర్చిదిద్దాలనే తపనతో నువ్వు తప్పటడుగు వేశావు.

కిశోర్ నీవు చేసిన ప్రతి పనిని కొండంతలుగా వూహించుకుని నిన్నొక శీలంలేని ఆడదానిగా చిత్రించి నీలో అణగివున్న కోరికలను తను తీరుస్తున్నానని తన మిత్ర బృందం దగ్గర చిలవలు పలవలుగా కల్పించి చెప్పడం నేను విన్నాను.

అది తప్పని, ఆ ప్రచారం కూడదని మందలించిన నా క్లాస్‌మేట్ నీ కొలీగ్ రామారావుని కిశోర్ తన మిత్రబృందంతో చితకబాదించాడు.

ఒక అధ్యాపకురాలిగా నీవు నీ ధర్మాన్ని నిర్వర్తించలేకపోయావు. ఒక్కసారి నీ చుట్టూ నువ్వు

నిర్మించుకున్న వలయాన్ని, అజ్ఞానాన్ని, అహంభావాన్ని తొలగించుకుని నేటి విద్యార్థి లోకం చేస్తున్న మహత్తర కార్యాలను ఒక్కసారిగా చూడు.

అజ్ఞానాన్ని పార(ద్రోలవలసిన విద్యావేత్తలు ఇంకా అంధకారంలోనే పయనిస్తున్నారనడానికి నీవే చక్కని ఉదాహరణ. నైతిక విలువలకు తిలోదకాలిస్తున్నారు. సాంఘిక కట్టుబాట్లును విడనాడుతున్నారు. పెద్దలంటే గౌరవం అసలులేదు.

'గురుబ్రహ్మ గురుర్విష్ణు... గురుదేవో మహేశ్వరః గురు సాక్షాత్ పరబ్రహ్మ!' అనేది అపహాస్యంగా వున్నది ఈ రోజులలో...

కత్తులు చూపించి కదనరంగంలోకి దుముకుతున్నట్టు సంవత్సరం మొత్తం చదవకుండా కుటిలమయిన ఎత్తులకు తావిస్తూ, జటిలమయిన రాజకీయాలకు అవకాశాలిస్తూ, తాము బలిపశువులమవుతున్న విషయాన్ని విస్మరించి సమాజంలో మారణహోమాలను చిత్రిస్తూ, అధికారంతో, దర్పంతో, అంగబలంతో సరస్వతీ కటాక్షాన్ని అక్రమంగా సంపాదిస్తున్నారు.

అందరూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులవుతూనే వున్నారు. అసలయిన ప్రథమ శ్రేణిలకు ఏనాడో చరమగీతం పాడేశారు. ఇప్పుడొచ్చే ప్రథమ శ్రేణి కేవలం కాగితం మీదే! ఆ కాగితానికి విలువ లేదు. ఆ కాగితం పొంది పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్న జూనియర్, సీనియర్, ఇంటర్, డిగ్రీ, ప్రయివేట్, ప్రభుత్వ, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ విద్యాలయాలలో అధ్యాపకులుగా చేరుతున్నారు. చేరి వాళ్ళు బోధించిందేమిటి?

ఒక అధ్యాపకురాలి మీద అభాండాలు వేసే ఉత్తర కుమారులందరూ తాము అభిమన్యులమవుతున్నామని దురభిప్రాయంతో ముందుకు వెళ్ళి వెనుకకు మరలడం ఎలాగో తెలుసుకోలేక అడ్డత్రోవలు తొక్కి అధికారాలు సంపాదిస్తున్నారు.

నీవు కేవలం కిశోర్ కోసం మన జీవితాలను నాశనం చేసుకోవడం నాకిష్టంలేదు.

బహుశా అతని ప్రస్తావన కేవలం నీ స్వేచ్ఛకు మార్గదర్శకం కావచ్చు.

కానీ సమాజం నిన్ను క్షమించదు...

ఈ మగధీరులు చెప్పేవి అన్నీ శ్రీరంగ నీతులు మాత్రమే!

నీ శరీరాన్ని వాళ్ళకు అర్పించినంతవరకు నీకు తాజ్ మహల్ ను చూపిస్తారు. బృందావనాన్ని చూపిస్తారు. ఆ తరువాత ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు.

అటువంటిది ఈ పురుషాధిక్య ప్రపంచం...

ఆఖరిసారిగా మరొకసారి ఆలోచన చేసుకో!

★★ ★★ ★★ ★★

ఈ మగ వాళ్ళకు చేతనయింది ఒక్కటే!

ఇలా చెత్త కాగితాలు రాసి బెదిరించడం. ఆ చెప్పదలుచుకున్నదేదో వచ్చి ముఖానే చెప్పవచ్చుకదా! ఇన్ని కాగితాలెందుకు? ఎంత సమయం వృధా ...?

అనుకుంటూ రెపరెపలాడుతున్న కాగితాలు దొంతరలను అక్కడే వదిలి తన పనిలో తను నిమగ్నురాలయింది శాంత.

ఆమె అటు వెళ్ళగానే ఇంట్లో పని చేయడానికి వచ్చిన పనిమనిషి సుజాత కంటపడింది సుదీర్ఘమయిన ఆ ఉత్తరం!

పర్యవసానం... తన మనసులోని మాటను శాంత ముందు వ్యక్తీకరించకుండా వుండలేపోయిందామె!



"మీ సన్మాన కార్యక్రమం రద్దయిపోయిందట ఎందుకని?" హీరోయిన్ ని అడిగాడు విలేఖరి.

"మేకప్ లేని నన్ను చూసి కూడా ఎవరూ గుర్తుపట్టక హీరోయిన్ గారికేదో పని ఉండి రాలేదు కాబోలు అనుకున్నార్ట జనం" నీరసంగా చెప్పిందా హీరోయిన్.

**టి.సురేష్‌బాబు, ఎం.విడమలూరు**

"అయితే... నేను చేసిన పని తప్పంటావా?" అని ప్రశ్నించింది శాంత.

"మేడమ్.. మీరు చేసిన పని తప్పని చెప్పగలిగే ధైర్యం నాలో లేదు. అయినా కాస్తో కూస్తో అనుభవాన్ని సంపాదించి మగవారి మాడపు చేష్టలకు బలి అయిన నేను మీరు చేస్తున్న పని తప్పని చెప్పడానికి వెనుకాడబోను" అని చెప్పింది సుజాత

"అంటే... ఏమిటి నీ ఉద్దేశం..."

"మేడమ్... నా గతంలో మాకు పని లేదు. నా గతం నాలోనే ఉండిపోనివ్వండి. తెలిసీ తెలియని ప్రాయంలో తెలియక తప్పిదం చేసి వివాహమయిన వ్యక్తితో జీవితాన్ని పంచుకోవాలనుకున్నాను పవిత్ర దేవాలయంలో అతను నాపై లైసెన్స్ పొందాడు. అంతా రాంగ్ సైడ్ అని ఆలస్యంగా గ్రహించాను. రాంగ్ సైడ్ నుంచి రైట్ సైడ్‌కు వచ్చేటప్పటికే యాక్సిడెంట్ అయిపోయింది. నాలుగవ నెల గర్భిణి... గర్భస్రావానికి మనస్కరించలేదు".

"అదేమంటే , అతనితోనే వుండిపోయి రాత్రంతా రాసక్రీడలు... పగలు ఆ ఇంటి ఇల్లాలికి, ఇంట్లో వుండే సంతానానికి ఊడిగం చేసే పనిమనిషిగా ఉండమన్నాడు. అలాంటి నికృష్ట బ్రతుకు బ్రతకడానికి మనస్కరించక తిరిగి రాంగ్ సైడ్‌లో తల్లిదండ్రులకు ముఖం చూపలేక నా కొత్తదారిని నేనే ఎన్నుకున్నాను."

"కరుణామయుడు కరుణ చూపించినట్టు చర్చి ఫాదర్ ఆదుకున్నాడు. చర్చిలోనే ప్రసవించాను. ఇప్పుడు నాకు ఎలాంటి విచారంలేదు. పట్టుదలతో ఎమ్.ఏ చదివి గౌరవనీయులైన అధ్యాపకురాలిగా చేరి నాలాంటి అభాగినులను కనీసం ఒక్కరినయినా అంధకారంలోనుంచి బాహ్యప్రపంచానికి తీసుకురావాలనే తపన నాలో రోజు రోజుకీ ఎక్కువ అవుతోంది.

మీలాంటి ఉద్యోగం చేసే కొందరి ఇళ్ళలో టైమ్ ప్రకారంగా వంట చేస్తూ జీవితాన్ని వెళ్ళబుచ్చుతున్నాను. మేడమ్ మీరు పయనిస్తున్న బాట చాలా ఇరుకు. మీరు ఎటూ కదలలేరు. మిమ్మల్ని కదలనీయకుండా కిశోర్‌లాంటి వ్యక్తులు దుర్మార్గులు కామంతవ వాళ్ళ కళ్ళు మూసుకుపోయాయి. వాళ్ళ అమ్మ మా చిట్టి స్కూలులోనే పని చేస్తున్నది" సుదీర్ఘంగా తన అనుభవాన్ని చెప్పింది సుజాత.

"అయితే నీకు కిశోర్ గురించి తెలుసా?" అంటూ ఆశ్చర్యాన్ని వెలిబుచ్చింది శాంత.

"అతని గురించి విని లాభం లేదు మేడమ్. మిమ్మల్ని గురించి అతను కాలేజీ ప్రాంగణంలో చేస్తున్న ప్రచారాలు నేను విన్నాను. అటువంటి వారిమీద దయదలచడం పాపం. అతను పరీక్ష తప్పాడు. అతను తిరిగి పరీక్ష ప్యాస్ అవ్వాలి అన్న మీ ఆలోచనకు అతని ఆలోచన పొసగదు. మన లాంటి స్త్రీలు ఈ ప్రపంచంలో ఇమడలేరు. అన్నిటికీ బరితెగించి బ్రతకలేము."

"సమాజం మారుతుందంటారు. నాగరికతా విలువలు పెరిగాయంటారు. స్త్రీ పురుషులు సమానం అంటున్నారు. నేను చేసిందే తప్పన్నారు కానీ అందుకు కారణమయిన ఆ మగవాడిని ఎవరూ తప్పు పట్టలేదు. అనాధ శరణాలయాలు వున్నాయంటారు. డెస్టిట్యూడ్‌హోమ్స్ వున్నాయంటారు. కానీ అక్కడ గౌరవ ప్రదమయిన స్త్రీలు జీవించలేరు. అవన్నీ ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ వ్యభిచార గృహాలుగా మారిపోయాయి.

"ఒక్కసారి తెలిసో తెలియకో తప్పు చేస్తే ఇక

అంతే... దానికి అంతులేదు. తప్పులు చేయమనే అంటుంటారు. ప్రతి ఒక్కరికీ ఆడదంటే అలుసే! మేడమ్ మీరు కేవలం నిందకు మాత్రమే గురయ్యారు. నాలా వంచింపబడలేదు. మీకూ ఒక బిడ్డ వున్నది. ఆ బిడ్డ భవిష్యత్ ఏమిటో ఆలోచన చేశారా?''

అన్న సుజాత మాటలతో శాంత మనసు అశాంతికి నిలయమయింది.

★★ ★★ ★★ ★★

''అదేంటే శాంతా. మాస్టారు గారు మూడు రోజుల క్రితమే ఈ ఊరు వదిలిపెట్టి వెళ్ళిపోయారు. ఉన్న నాలుగు రోజులూ ఆ వీధి చివరకే చూస్తుండేవారు. ఏ రిక్షా వచ్చినా, ఏ అలికిడి అయినా పాపం నీ కోసమే ఎదురుచూసేవాళ్ళు. నువ్వొస్తే ఈ అడ్రస్ ఇవ్వమన్నారు''.

మాస్టారు గారి కొలీగ్. శాంత క్లాస్‌మేట్ సరళ చిరునామా వున్న కాగితాన్ని అందించింది.

''ఊటీ... అక్కడకు ఎందుకు వెళ్ళారు? ఇది సీజన్ కాదే!''

''మాస్టారు గారు వెళ్ళింది విహార యాత్రకు కాదు. రాజీనామా చేసి అక్కడ హాస్టల్‌లో వార్డెన్‌గా స్కూల్‌లో టీచర్‌గా ఉద్యోగం చేయడానికి వెళ్ళారు. ఇవన్నీ నీకు తెలియవా? ఈ మధ్యేమయినా గొడవలా? ఒక నెల రోజుల నుంచి మాస్టారు గారు అదోలా వుంటే ఏమో అనుకున్నాను. సరిగా భోజనం చేసేవారు కాదు. ఎప్పుడూ పాపను ఎత్తుకునే తిప్పుతూ వుండేవారు. అదేం చోద్యమే. ఆ పాప ఒకనాడన్నా 'అమ్మా' అని అనడం నేను వినలేదు'' అంటూ విస్తుబోయింది సరళ.

శాంత ఏమీ చెప్పలేక మౌనంగా ఆలోచన చేస్తూ ఊటీ వెళ్ళాలంటే ఏ రైలు అందుబాటులో వుంటుందో అన్న ఆలోచనలో వుండిపోయింది.

నర్సాపూర్ నుంచి విజయవాడ... విజయవాడ నుంచి మద్రాసు.. మద్రాసు నుంచి ఊటీ... అంటే కనీసం రెండు రోజులుపడుతుంది.

''కాఫీ త్రాగవే'' అని కాఫీ కప్పుతెచ్చి చేతికిచ్చింది సరళ.

శాంత మౌనంగా కాఫీ త్రాగుతుండిపోయింది

''శాంతా. నువ్వూ నేనూ ఐదు సంవత్సరాలు కలిసి చదువుకున్నాం. హాస్టల్‌లో కూడా కలిసే వున్నాం. నీ మొండిపట్టుదల గురించి నాకు తెలియనది ఏముంది. ఎందుకే ఆ పట్టుదల. పట్టుదల అన్నది ప్రగతి కోసం కానీ సంసారంలో కాదు. ఉద్యోగం చేసేది నువ్వొక్కదానివేనా? నేను చేయడంలేదా? ఆయనకు తీరిక వున్నా లేకపోయినా ప్రతి శని, ఆదివారాలలో నేనే శెలవు పెట్టి ఆయన దగ్గరకు వెళ్ళడం లేదూ. మాస్టారు గారిని కోరి పెళ్ళి చేసుకున్నందుకు ఆయనతో ఎంతో అన్యోన్యంగా వుండాలి కానీ ఇలా దూరంగా వుండడం ఏం బాగోలేదే'' అని హితబోధ చేస్తూనే వున్నది సరళ.

శాంత మాత్రం మానసికంగా ఊటీలోఉన్నది

సరళ చెప్పేవి ఏమీ తలకు ఎక్కడం లేదు.

★★ ★★ ★★ ★★

మద్రాసు సెంట్రల్‌లో రైలు దిగింది శాంత. తను వెళ్ళవలసిన రైలు ఇంకా గంటకు కానీ బయలుదేరదు.



## టి.వి. ఆంటీ

సహజ నటి 'జయసుధ' చిత్ర పరిశ్రమలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకొని తన కంటూ ఓ ప్రత్యేకమైన శైలిని వశపరుచుకుంది. ఈ పాత్ర జయసుధ మాత్రమే వేయగలదు అన్న స్థాయిలో కీర్తి గడించింది. ఈ మహానటి దృష్టిలో బుల్లితెర వైపుకు మళ్ళింది. 'శాంతి నికేతన్' సీరియల్‌కు శ్రీకారం చుట్టింది. బెస్ట్ ఆఫ్ లక్ ఆంటీ!

— కొత్తకోట.

తనకు ఇప్పటికి అర్థమయింది ఒంటరితనం అంటే ఏమిటో?

గంట గడవడమే ఎంతో భారంగా వుంది.

ఆ ఆలోచనలే భయంకరంగా ఆమెను పీడిస్తున్నాయి. ఆమె మనసు గతంలోకి తొంగి చూసే ప్రయత్నం చేసింది.

తను చదువుకునే రోజులలో కానీ దాంపత్య జీవనంలోని తొలి రోజులలో కానీ ఇప్పటి దాకా ఇటువంటి ఒంటరితనాన్ని బాధను అనుభవించలేదు.

చిన్నతనం నుంచీ నాయకురాలిగా పెరిగింది. చివరకు కోరుకున్న వ్యక్తితోనే జీవితాన్ని పంచుకోగలిగింది కూడా. ఒక బిడ్డకుతల్లి అయితే అయింది తప్ప ఆ బిడ్డ ఆలనా పాలనా చేసేందుకు తన తల్లి మనసు ఇష్టపడలేదు.

బిడ్డను భర్తకు అప్పజెప్పింది.

తను మాత్రం తనకు నచ్చిన మార్గంలో వుండిపోయింది.

ఆమె మనసు నిండా ఆలోచనలు ముసురుతున్నాయి.

అవును!

తనెంత కర్కశంగా ప్రవర్తించిందో ఇప్పుడు తెలిసి వస్తోంది!

తన భర్తవైపు బంధువులను ఎవరినీ రానివ్వలేదు. పాపం అతని స్నేహితులు ఎవరొచ్చినా వాళ్ళందరికీ తను చేసిన అమర్యాద ఏమిటో ఇప్పుడు తెలిసి వస్తున్నది.

ప్రతి ఒక్కరూ తన గురించే మాట్లాడుకుంటున్నారు అన్న అపోహ ఆమెను మిక్కిలిగా వ్యధకు గురి చేసేది. అందుకే ఆమె ప్రవర్తన అలా వుండేది!

ఆరోజు ఇంకా తనకు బాగా గుర్తు!

తన భర్త కొలీగ్ రజని ఎగ్జామినర్‌గా వచ్చింది. ఆమెను భోజనానికి పిలిచాడు. వాళ్ళిద్దరి మధ్య ఏదో రహస్య సంబంధం వున్నదని ఊహించుకున్న తను వంట చేయకుండా కాలమంతా వ్యర్థం చేసి వంట అయిందా అని భర్త ప్రశ్నిస్తే...

''నేనే మీ వంట ఇంటి కుందేలును కాను. మీకూ మీ ప్రేయసికి వంట చేసిపెట్టి మీ ఇద్దరినీ ఒక శయ్యాతల్పంపై పరుండబెట్టి వింజామరులు వీచే చెలికత్తెను అంతకన్నా కాదు. అసలు ఆవిడకూ, మీకూ ఉన్న సంబంధం ఏమిటి? ఆవిడతో ఏమిటా పకపకలు?'' అంటూ నిలదీసింది భర్తను

అవాక్కయ్యాడతను.

పాపం... అంతకు మించి ఏమీ చేయలేకపోయాడు.

''థాంక్స్ ఫర్ ది డిన్నర్'' అంటూ వెళ్ళిపోయింది రజని.

కనీసం అప్పుడయినా లాగి చెంప దెబ్బ కొట్టి వుంటే తను మారేదేమో!

ఎప్పుడూ ఎవరో ఒకరు తన భర్త బంధువులంటూ, స్నేహితులంటూ వస్తూనే వుండేవారు. ఏ ఒక్కరితోనూ తను ఏనాడూ సరిగ్గా ప్రవర్తించలేదు.

రజని రాసిన వుత్తరం చదివిన తరువాతనయినా తను మారి వుండవలసింది!

నిజానికి ఆమె రాసిన దాంట్లో తప్పేమీ లేదు.

'మీ ఆవిడలో బాహ్య సౌందర్యం కాదు. మనో సౌందర్యం అంతకన్నా లేదు. నువ్వు చేసింది త్యాగమో, లేక నీ పూర్వ జన్మ సుకృతమో అది నీకే తెలియాలి'

ఆమె అన్నది అక్షర సత్యం!

నిజమే. తను అందగత్తెనని తనకు తనే అనుకుంటూ వుండేది.

కానీ, మాస్టారుగారు నన్నెలా స్వీకరించారో ఇప్పటికీ అర్ధంకాదు. దగ్గరకు ట్యూషనుకు వెళుతుండేదానిని. కావాలనే ఆయనతో చనువుగా వుండేదానిని. ఫలితంగా కాలేజీ గోడల నిండా మా పేర్లే!

అందులో ఎంత సత్యం వున్నదో తనకు తెలుసు.

అయినా మౌనం వహించాను.

ఒక అమాయక ఆడపిల్ల జీవితం గోడలకు ఎక్కడం ఎంత దారుణమో దాని పర్యవసానం ఎలా వుంటుందో పరిణామాలు ఎలాంటివో ఊహించిన మాస్టారు గారు గొప్ప మనసుతో నాతో వివాహానికి వెంటనే ఒప్పుకున్నారు.

తను మాత్రం ఏనాడూ తన భర్తకు కూసింతయినా సుఖసంతోషాలను ఇవ్వలేదు.

ఇప్పుడవన్నీ తలచుకుని సాధించేదేమిటి? అనే ప్రశ్న దగ్గర ఆగిపోయాయి ఆమె ఆలోచనలన్నీ.

రైలు బయలుదేరింది.

★★ ★★ ★★ ★★

చిరునామా తెలికగానే కనుక్కోగలిగింది శాంత.

కానీ మాస్టారు గారు అక్కడలేరు.

హాస్పిటల్ కు వెళ్ళారని తెలిసింది.

ఎందుకు వెళ్ళారో! ఆయనకు ఏమయినా అయిందా? ఎప్పుడూ లేనిది కుడి కన్ను అదరడం మొదలు పెట్టింది. హాస్పిటల్ కు వెళదామని బయలుదేరబోతుంటే చెట్టు మీద కాకి అపశకునంగా రయ్ మంటూ తన భుజాలను తాకుతూ వెళ్ళిపోయింది.

కాకి తగలడం.. కుడికన్ను అదరడంతో ఆమె మనసు మనసులో లేదు.

ఆమె హాస్పిటల్ కు వెళ్ళేటప్పటికే జరుగనేసిన దారుణం జరిగిపోయింది.

మాస్టారుగారికి ఏమీ కాలేదుకానీ పాప మాత్రం ఈ లోకం నుంచి వెళ్ళిపోయింది.

"శాంతా యూ ఆర్ టూ లేట్. యూ హావ్ డిలేడ్ ఎవ్విరిథింగ్ ఇన్ లైఫ్ అండ్ వాంటెడ్ లోన్లినెస్. ఎంజాయ్ యువర్ సెల్ఫ్. ఆల్ దిబెస్ట్" అంటూ పాప మృతదేహాన్ని కాటన్ బాక్స్‌లో పెట్టడంలో నిమగ్నమయిపోయాడాయన.


దిక్కుతోచని శాంత కుప్ప కూలిపోయింది.

Ⓜ

# బర్త్‌డే గ్రీటింగ్స్



పేరు: కొప్పిశెట్టి ఇందిరారేణుక
పుట్టినతేది: 1–2–1992
తలిదండ్రులు: అరుణ, లక్ష్మీ నారాయణ
చిరునామా: కుతుకులూరు,



పేరు: బేబి.సుచిత్ర
పుట్టినతేది: 27–11–95
తలిదండ్రులు: సుగుణ, భగవంతు
చిరునామా: హైదరాబాద్



పేరు: వి.ప్రియాంక
పుట్టినతేది: 25–6–1992
తలిదండ్రులు: లక్ష్మి, గాంధీ
చిరునామా: సికింద్రాబాద్



పేరు: ఎస్.ఇర్ఫాన్ భాష
పుట్టినతేది: 14–12–93
తలిదండ్రులు: హసీనాబేగం, చాన్ భాష
చిరునామా: కడప